ప్రజాశక్తి

ఆదివారం 9 జూన్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మత్స్యకార భరోసాకు మోక్షమెప్పుడో ?

తీరంలో మత్స్యకారులు (ఫైల్‌ఫొటో)

- లబ్ధిదారుల గుర్తింపు పూర్తయినా అందని సాయం
- వేట నిషేధ కాలంలో ఆర్థిక ఇబ్బందుల్లో మత్స్యకారులు
- కొత్త ప్రభుత్వం తక్షణం స్పందించాలని వేడుకోలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మత్స్యకార భరోసా కింద అందే రూ.10 వేలు కోసం గంగపుత్రులు ఎదురుచూస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడినందున తక్షణం పంపిణీ చేయాలని కోరుతున్నారు. ప్రతిఏటా మే రెండో వారంలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు మత్స్యకార భరోసాను ప్రభుత్వం జమ చేసేది. ఈసారి అలా జరగలేదు. ఎన్నికల కోడ్ అడ్డంకిగా నిలిచింది. మంగళవారం ఓట్ల లెక్కింపు పూర్తవగా, ఇప్పుడు ఎన్నికల కోడ్ కూడా ముగిసింది. 12న కూటమి ప్రభుత్వ ప్రమాణ స్వీకార మహూర్తం కూడా ఖరారైంది. ఈ నేపథ్యంలో తమకు 'భరోసా' కల్పించాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విశాఖ జిల్లాలో మర పడవలు, ఇంజిన్ పడవలు, తెప్పలు కలిపి 2264 ఉన్నాయి. వీటిలో 695 వరకు మర పడవలు ఉన్నాయి. మిగిలినవన్నీ ఇంజిన్ పడవలు, తెప్పలు. ఫిషింగ్ హార్బర్‌తో సహా 15 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు.. ఆయా కేంద్రాల్లోని మత్స్యకారులు, బోట్లకు సంబంధించిన సర్వే ప్రక్రియను మత్స్యశాఖ ఆధ్వర్యంలో 15 బృందాలు ఈసరికే నిర్వహించాయి. చేపల వేటపై 13,517 మంది ఆధారపడి జీవనం సాగిస్తున్నట్లు గుర్తించారు. ఆ వివరాలను మత్స్య శాఖ కమిషనర్‌కు నివేదించారు. అన్ని జిల్లాల నుంచి అందిన నివేదికలను పరిశీలించి ఆరు అంచెల గుర్తింపు ప్రక్రియను మత్స్యశాఖ కమిషనర్ కార్యాలయం ఈసరికే పూర్తి చేసింది. లబ్ధిదారులలో ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, 300 యూనిట్లు దాటి విద్యుత్తును వినియోగించేవారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందే వారు ఉంటే భరోసా అందటం లేదు. అటువంటి వారి పేర్లు తొలగించి తుది జాబితాను ఈసరికే విడుదల చేసినట్లు తెలిసింది. ఈ జాబితా ప్రకారం మత్స్యకార భరోసా కింద రూ.10 వేల ఆర్థిక సాయం అందాల్సి ఉంది. మే రెండో వారంలో అందాల్సిన భరోసా మిగతా 2లో..

పర్సా జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

మహోన్నతుడు.. పర్సా

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆంధ్ర రాష్ట్ర కార్మికోద్యమంలో మహోన్నతమైన వ్యక్తి పర్సా సత్యనారాయణ అని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ కొనియాడారు. శనివారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. తొలుత కార్మికోద్యమ నేత పర్సా సత్యనారాయణ, ఇటీవల మృతిచెందిన అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ విశాఖ జిల్లా అధ్యక్షులు తులసి, సిఐటియు తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులోవ చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడారు. పర్సా ఆంధ్ర రాష్ట్ర కార్మికోద్యమంతో మమేకమై పనిచేశారన్నారు. జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారని తెలిపారు. సింగరేణి బొగ్గు గనులలో ప్రారంభమైన ఆయన ప్రస్థానం రాష్ట్ర కార్మిక ఉద్యమానికి దిక్సూచిగా నడిచిందన్నారు. 1970లో సిఐటియు మిగతా 2లో..

గణబాబు దృష్టికి మున్సిపల్ కార్మికుల సమస్యలు

వార్త 2లో..

రామోజీరావుకు ఘన నివాళి

వార్త 3లో..

12న బిఒఐ ఆధ్వర్యాన సంఘౌతా దినోత్సవం

వార్త 2లో..

దీక్షల్లో కూర్చున్న ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు, కార్మికులు

స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

వార్త మెయిన్‌లో..

నాటక రంగానికి విశ్వవ్యాప్త ఆదరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నాటక రంగానికి విశ్వవ్యాప్త ఆదరణ ఉందని పలువురు వక్తలు అన్నారు. నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టిఎస్ఆర్ కాంప్లెక్స్‌లోని రంగ సాయి నాటక గ్రంథాలయంలో శనివారం బాల బాలికల వేసవి నట శిక్షణా శిబిరం ముగింపోత్సవం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన లీడర్ సంపాదకులు, రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి.రమణమూర్తి మాట్లాడుతూ ఎపిలోనే నాటక రంగం పట్ల కాస్త చిన్నచూపు ఉందన్నారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో నాటక థియేటర్లు ఉన్నాయని, నాటకం చూడడానికి టికెట్టు రూ.200 ఉంటుందని, నాటకం ప్రారంభానికి ముందుగానే టికెట్లు అమ్ముడు అయిపోతాయని తెలిపారు. అక్కడి ప్రభుత్వం కూడా నాటక రంగానికి మంచి గుర్తింపు ఇస్తోందన్నారు. అక్కడ పిల్లలకు నాటకానికి సంబంధించి పాఠశాలలోని క్లాసులలో ఒక తరగతి ఉంటుందని తెలిపారు. అది ఎపిలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. నేడు ఇక్కడ కూడా నాటక రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీలోని ఆడిటోరియంలో ఇప్పటికీ నాటకాలు జరుగుతూ ఉంటాయని, టికెట్లు కొనుక్కొని ప్రేక్షకులు ఆసక్తితో వీక్షిస్తారని అన్నారు. ముఖ్యంగా నాటకాలను చూడడానికి యువత వస్తుంటారని చెప్పారు. ఆ నాటకాల్లో సామాజిక సందేశం ఉంటుందన్నారు. నాటకాల ద్వారా ఎన్నో జీవిత పాఠాలు నేర్చుకోవచ్చన్నారు. శ్రీదేవి, రోజారమణి వంటి వారు నాటకాలు వేసి బాల నటులుగానే సినిమా రంగంలోకి వచ్చారని గుర్తు చేశారు. నటులు, దర్శకులు నవరసమూర్తి టాలెంటెడ్ వ్యక్తి అని, 20 మంది బాలలకు మిగతా 2లో..

నాటకాల్లో శిక్షణ పొందినవారితో అతిథులు

నాటకంలోని సన్నివేశంలో చిన్నారులు

మొదటి పేజీ తరువాయి..

మత్స్యకార భరోసాకు మోక్షమెప్పుడో ?

దాదాపు నెల రోజులు కావొస్తున్నా రాకపోవడంతో మత్స్యకారులు ఆందోళనకు గురవుతున్నారు.

ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు సముద్రంలో చేపల వేటపై నిషేధం ఉంది. ఇంకో వారంలో నిషేధం ముగియనుంది. దాదాపు రెండు మాసాల పాటు మత్స్య వేట లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులలో మత్స్యకారులు ఉన్నారు. ఈ సమయంలోనైనా మత్స్యకార భరోసా అందితే ఊరట లభించేదని, ఇప్పటికే భరోసా నిధులు అందక మరింత తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని మత్స్యకారులు అంటున్నారు. చేపల వేట మొదలయ్యాక ఇస్తే ఏం లాభమని కొందరు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా జిల్లాలో 2061 మంది మత్స్యకారులను ఆయిల్ సబ్సిడీ కార్డును ఉపయోగించలేదనే నెపంతో తొలగించారని, ఇది దుర్మార్గమని అంటున్నారు. నూతన ప్రభుత్వం దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని, మత్స్యకార భరోసాను రూ.25 వేలకు పెంచి ఇవ్వాలని కోరుతున్నారు.

నాటక రంగానికి విశ్వవ్యాప్త ఆదరణ

కళాకారులుగా శిక్షణ ఇచ్చారని, మరింత మందిని తీర్చిదిద్దాలని, అందుకు రైటర్స్ అకాడమీ సహాయ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ ఐదేళ్లలో కరోనా ప్రభావం, ప్రభుత్వ తీరు వల్ల నాటక రంగానికి ఆదరణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు కుప్పులి వెంకటేశ్వరరావు కుమారుడు, ఎయు రంగస్థల విభాగ పూర్వపు అధ్యాపకులు ప్రసాద్ మాట్లాడుతూ కన్యాశుల్కంలో ఎనిమిదో ఏట నటించానని గుర్తు చేసుకున్నారు. పిల్లలకు నాటక రంగంలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. వారిని కళాకారులుగా తీర్చిదిద్దడం గర్వించదగ్గ విషయమన్నారు. నవరసమూర్తి, బాదంగీర్ సాయి కళా రంగానికి చేస్తున్న సేవలను కొనియాడారు. పిల్లలందరూ కళా రంగంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. రంగస్థలం నటులు, దర్శకులు, కవి ప్రసాద్ మాట్లాడుతూ చిన్నారులను బాల నటులుగా తీర్చిదిద్దడంలో నవరసమూర్తి కృషి మరువలేనిదన్నారు. ఆంధ్రా బ్యాంక్ అధికారి సుబ్రహ్మణ్యం శిక్షణ పొందిన బాల నటులను, రంగసాయి నాటక గ్రంథాలయ వ్యవస్థాపకులు బాదంగీర్ సాయిని అభినందించారు.

ఆకట్టుకున్న చిన్నారి రియాన్ష్ అభినయం

చిన్నారి రియాన్ష్ దుర్యోధనుని ఏకపాత్ర అభినయం అందరినీ అలరించింది. పాత్రలో లీనమవుతూ పిట్ట కొంచెం కూత ఘనం అన్న చందంగా రియాన్ష్ డైలాగ్స్ పలుకుతూ దుర్యోధనుని హావభావాలను ప్రదర్శించాడు. నిజంగా దుర్యోధనుడే తమ ముందుకు వచ్చారా అన్న ఫీలింగ్ వీక్షకులకు రియాన్ష్ కలిగించాడు. చిన్నారి ఆది డైనోసార్ నడక, పిల్లి మొగ్గలతో నవరసాలు చేసి అలరించాడు. అలాగే కృష్ణుడు పాత్రలో కార్తికేయ, శకుని పాత్రలో రీమా, ద్రౌపది పాత్రలో నేహ, కీచకుని పాత్రలో ఎన్.విష్ణు, వాత్సాయని, వివిధ పాత్రల అభినయాన్ని బాలలు గాయత్రి, జయంతి, ఎన్‌టి.శ్రీనివాస్ కుమార్, ధనుష్, పివి.రాజు, నిత్యశ్రీ, ఎస్ఏవిఎన్.శ్రీరామ్, శ్రీకాంత్, యశ్వంత్, సౌమ్య, తనిష్క ప్రదర్శించారు.

అనంతరం రైటర్స్ అకాడమీ చైర్మన్ రమణమూర్తి, అతిథులు కలిసి నవరసమూర్తి, రామజోగారావు, బాలలను ఘనంగా సత్కరించారు. ప్రముఖ పాత్రికేయులు ఎన్.నాగేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో హేమ, కుమారి హర్షిని, శ్రీకాంత్, తేజ, దుర్గారావు, జమ్మా చిన్నబాబు, వియ్యపు రామకృష్ణ, ఇమంది ఈశ్వరరావు, గాజువాక నూకరాజు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహోన్నతుడు.. పర్సా

ఏర్పడినప్పుడు ఆంధ్ర రాష్ట్ర మొదటి అధ్యక్షునిగా ఎన్నికయ్యారని తెలిపారు. విశాఖపట్నంలో కార్మిక ఉద్యమ నిర్మాణంలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. కార్మికలోకం మాసపత్రికను తీసుకురావడంలోనూ, దాన్ని పంపిణీ చేయడంలోనూ ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయాలంటే ప్రత్యేకంగా పత్రిక ఉండాలన్న అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారన్నారు. పర్సా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన జీవిత విశేషాలతో పుస్తకాన్ని సిఐటియు రాష్ట్ర కమిటీ ముద్రించిందని, ఆ పుస్తకాన్ని ప్రతి కార్యకర్తా చదవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఆ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యు.రామస్వామి, కెఎం.కుమార్ మంగళం, పి.వెంకటరెడ్డి, వై.రాజు, జి.అప్పలరాజు, కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, బి.జగన్, ఎం.సుబ్బారావు, యు.రాజు, ఒ.అప్పారావు, ఆర్.లక్ష్మణమూర్తి, ఎస్.పద్మ, మంగశ్రీ, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ దేశ ప్రయోజకులుగా నిలవాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు దేశ ప్రయోజకులుగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్ పచ్మరీహిల్స్‌లోగల భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన నేషనల్ అడ్వంచర్ ప్రోగ్రాంలో పాల్గొని నగరానికి చేరుకున్న వివిధ పాఠశాలల విద్యార్థులకు శనివారం మద్దిలపాలెంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ దేశంలో చక్కని క్రమశిక్షణతో పాటు ప్రతిభా పాటవాలు కలిగిన సంస్థ అని కొనియాడారు. కార్యక్రమంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విశాఖ జిల్లా కార్యదర్శి దాసరి వేణుగోపాల్, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ మారుతి హరీష్ కుమార్, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం విశాఖ నగర కార్యదర్శి కె.ఎల్లయ్య పాల్గొన్నారు.

గెలుపోటములపై చర్చ..!

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'బళ్లు ఓడలౌతాయి... ఓడలు బళ్లవుతాయి'... అన్న సామెతను గుర్తుకు తెచ్చేలా ఈ నెల 4న ప్రజల తీర్పు వెలువడింది. విశాఖలో ఏ నోటా విన్నా... గెలుపోటములపైనే ఇప్పుడు చర్చ సాగుతోంది. జగన్ నేతృత్వంలోని వైసిపి ఓటమి, కూటమి అభ్యర్థులకు వచ్చిన భారీ మెజారిటీలు.. వీటిపైనే జనం ఎక్కడ చూసినా చర్చించుకుంటున్నారు. వైసిపి నేతలు, ముఖ్యంగా మాజీ మంత్రి అమర్‌నాథ్ ఓటమి తరువాత మీడియాతో మాట్లాడుతూ 'మేం ఎక్కడెక్కడ పొరపాట్లు చేశామో సమీక్ష చేసుకుంటాం' అని ప్రకటించారు. వైసిపి శ్రేణుల్లో నెలకొన్న అంతర్మథనాన్ని చూస్తే పార్టీ అధిష్టానానికీ, ఎమ్మెల్యేలు, ఇంకా దిగువ శ్రేణి కేడర్‌కూ మధ్య అంతరం పెరిగిపోయినందునే ఈ పరిస్థితి వచ్చిందన్నది సారాంశంగా ఉంది. వాలంటీర్ల వ్యవస్థ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఉన్నప్పటికీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు కోర్టు ఆదేశాలతో వీరి విధులు నిలిచిపోవడంతో జనంతో బంధం తెగిపోయిందన్న వాదనా వినిపిస్తోంది. వైసిపి కేడర్‌కు ప్రజలతో అప్పటికే కనెక్షన్ కట్ అయిపోవడంతో ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు రాష్ట్రంలో మాదిరిగానే ఇక్కడ కూడా ఘోరంగా ఓటమి చెందారని చెప్పుకుంటున్నారు. 2019 ఎన్నికల్లో భీమిలి, గాజువాక, పెందుర్తి అసెంబ్లీ సెగ్మెంట్లు, విశాఖపట్నం పార్లమెంట్ స్థానం వైసిపి ఖాతాలో ఉండేవి. 2024 ఎన్నికల్లో కూటమి గాలిలో అవన్నీ పటాపంచలయ్యాయి. వైసిపి ఘోరపరాజయం పాలైంది. కనీసం హోరాహోరీ ఎన్నికల పోరు జరుగుతుందని రాజకీయ పరిశీలకులు, పలు పార్టీలు భావించినా ఎక్కడా ఆ వాతావరణం కానరాలేదు. వార్ అంతా వన్‌సైడ్‌గా మారిపోయింది. కూటమి అభ్యర్థులు పల్లా, గంటా తదితరులు రికార్డు మెజారిటీలు సాధించారు.

జివిఎంసిలో ప్రజలపై చెత్త, ఆస్తి పన్నుల భారాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలపై ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం వంటి అంశాలు ఓటర్లను ప్రభావితం చేశాయని చెప్పక తప్పదు. విశాఖలో అధికార పార్టీకి చెందిన నేతల భూ దందాల వ్యవహారం సైతం మధ్యతరగతి, సామాన్య ప్రజల ఆగ్రహానికి కారణంగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ విషయంలో అధికార వైసిపి గోడమీద పిల్లి వాటంగా వ్యవహరించడం సైతం ఓటర్లకు మింగుడు పడలేదు.

ప్రభావం చూపని విశాఖ రాజధాని అంశం

విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించినప్పటికీ ఈ ప్రాంత ప్రజానీకం గత ఎంఎల్‌సి ఎన్నికల్లోనే వైసిపికి ఓట్లు వేయలేదు. టిడిపికి ఆ సమయంలో పట్టభద్రులంతా పట్టం కట్టారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకొచ్చేసరికి ఇంకా తీవ్ర స్థాయిలో ఓటర్లు స్పందించారనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

ఎన్నికల ముందునాటికి విశాఖ కేంద్రంగా టన్నుల కొద్దీ గంజాయి బయటపడడం, యువత దీనికి బానిస కావడం, పలుచోట్ల భూ దందాలు, తగాదాలు వంటివి వైసిపిని ఈ ఎన్నికల్లో పరాజయం దిశగా తీసుకెళ్లాయి. భూ కబ్జాలతో వైసిపికి చెందిన కొంతమంది పెద్దల తీరు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో ఏపి పరిపాలనా రాజధానిగా విశాఖను జగన్ ప్రకటించినా ఈ ప్రాంత ప్రజల నుంచి ఎలాంటి సానుకూలతా రాలేదు. ఎన్నికల్లో నెగిటివ్ ప్రభావమే వైసిపిపై పడింది.

గణబాబు దృష్టికి మున్సిపల్ కార్మికుల సమస్యలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయం సాధించిన గణబాబును జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు శుక్రవారం సాయంత్రం కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్ల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.వెంకట్ రెడ్డి, అధ్యక్షులు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి యు.రాజు, వర్కింగ్ జనరల్ సెక్రటరీ ముద్దాడ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గొలగాని అప్పారావు, ఉపాధ్యక్షులు జెఆర్.నాయుడు, వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర రెడ్డి, ఉపాధ్యక్షులు కె.వెంకటరావు, శ్రావణ్ పాల్గొన్నారు.

గణబాబును కలిసిన జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు

12న బిఒఐ ఆధ్వర్యాన సంఝౌతా దినోత్సవం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 12న దేశవ్యాప్తంగా ఉన్న తమ అన్ని శాఖలు / జోన్లు ఎఫ్‌జిఎంఒల వద్ద వన్ టైం సెటిల్మెంట్ కింద రుణ గ్రహీతల ఎన్‌పిఎ రుణ ఖాతాలను సెటిల్ చేయడానికి సంఝౌతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ మేరకు బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం జోనల్ కార్యాలయం వారు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. బ్యాంకులో చిన్న, మధ్యస్థ విలువ కలిగిన రుణ ఖాతాలను సెటిల్ చేయడానికి ప్రత్యేక వన్ టైం సెటిల్మెంట్ పథకాలను కలిగి ఉన్నట్లు తెలిపారు. తద్వారా ఎన్‌పిఎ ఖాతాలు ఉన్న రుణ గ్రహీతలకు ప్రత్యేక తగ్గింపులు అందించబడతాయని పేర్కొన్నారు.

BEFORE THE VII ADDITIONAL SENIOR CIVIL JUDGE COURT AT VISAKHAPATNAM
O.S.No. 389 / 2022

Between:
Kovvuri Narasi Reddy ... Plaintiff
And:
Damodar Devasani ... Defendant

PUBLIC NOTICE

To,
Defendant:
Damodar Devasani,
S/o. Devadas, Hindu, aged about 43 years, Residing at D.No.7-8-1(42), Flat No.9, 4th floor, Villa Royal Apartments, VUDA Children Theatre Visakhapatnam. Presently Residing at Row House-3, Seasheel Apartment, Dasapalla Hills, Visakhapatnam-530003.

Please take notice that the above named appellants filed the above matter against you and the same stands posted on **22-07-2024 at 10-30 A.M.** for your appearance, and on that day you are required personally or through advocate to attend before the Hon'ble Court at 10-30 A.M. failing which the matter will be heard and determined in your absence as ex-parte as per law.

K.P.NAIDU & G.PRASAD
Advocates, Visakhapatnam,
Cell: 98486 33496

IN THE HONOURABLE COURT OF THE SPEICIAL METROPOLITAN MAGISTRATE-VII, AT VISAKHAPATNAM
S.T.C. No: 4937/2023

Between:
M/s Chilukuri Chits (India) Private Limited, (Previously Known as Chilukuri Chits (AP) Pvt., Limited, Represented by its Foreman/Managing Director, Sri. Chilukuri Satyanarayana, S/o Somaraju, D.No: 47-15-14/17, Flat No: 302, 2nd Floor, VRC Complex, Opposite TSR Complex, Dwarakanagar, Visakhapatnam-530016 ... COMPLAINANT
And:
Sri Yellapu Madhava Rao ... ACCUSED

NOTICE

To
Sri Yellapu Madhava Rao, S/o SriY.V.Ramana, D.No;50-50-23/4/A, TPT Colony, Seethammadhara, Visakhapatnam-530013.

Please take notice that the above named complainant filed the above S.T.C. No: 4937/2023 against you under section 138 of NI Act and the matter is coming for your appearance in the above proceedings and stands posted to **27.06.2024**, on that day you are personally or through Advocate attend before the above said Honourable Court at **10.30 AM** in person or duly instructed by the Advocate, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

USV PRASAD
P.SUKUMAR RAO
Advocates
D.No.46-20-81, Dondaparthi, Bazaar Road, Visakhapatnam-16.
Cell No:9866022537

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం

I.A. 609/2023; O.S. 136/2017

Between:
గంపల అమ్మాజీ ...పిటీషనర్ / వాది
మరియు
కోట అర్జున్న మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్ / 1, 2 ప్రతివాదులు / 3, 4 ప్రతివాదులుగా చేర్చవలసినవారు

రెస్పాండెంట్ నెం. 4 :
R_4: శ్రీమతి పిట్ట సత్యవతి, భర్త: సత్యనారాయణ, వయస్సు 52 సం॥లు, హిందూ, గృహిణి, వేల్పుల వీధి, అనకాపల్లి, విశాఖ జిల్లా.

పై పిటీషన్‌లో 4వ రెస్పాండెంటు అయిన మీకు, మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 21-06-2024 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున సదరు దావాలో పిటీషన్‌లో మీరు స్వయముగా లేదా న్యాయవాదుల ద్వారా పై కోర్టువారి ఎదుట **ది. 21-06-2024వ సం॥రం తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 21-06-2024

మేరుగు రాజారావు, సి.హెచ్. రమణి
అడ్వకేట్స్, పిఠాపురం.
పిఠాపురం.
ది.08-06-2024 సెల్: 9440522671

IN THE HON'BLE COURT OF THE XIII ADDL.DISTRICT JUDGE AT: GAJUWAKA, VISAKHAPATNAM
E.P. 5/2023 in A.C.15/2021

Between:
M/s. Sree Gokulam Chits & Finance Co.,(P) Ltd., No.49, Arcot Road, Kodambakkam, Chenni-600024, Rep. by its authorized agent GPA and Assistant Legal Manager Smt. P. Padmaja, D/o. (late) I.H. Sastry, Off/at Dabagardens, Visakhapatnam ...Decree Holder
And:
M/s. Annapoorna Associates, Rep. by its Managing Partner Smt. Kosaraju Annapurna & 2 others ...Judgment Debtors

NOTICE

To,
J.Dr No.1:M/s. Annapoorna Associates Rep. by its Managing Partner Kosaraju Annapurna, C/o. Viswanatham, D.No.8-4-8, Maruthi Nagar, Old Gajuwaka, Visakhapatnam-530026.
J.Dr No.3: Smt. Kosaraju Annapurna, W/o. Kosaraju Sivaram Prasad, C/o. Viswanatham, D.No.8-4-8, Maruthi Nagar, Old Gajuwaka, Visakhapatnam-530026.

Pleasetake notice that the above named D.Hr Company has instituted the above E.P against you for a sum of **Rs. 65,85,122/-** with interest and costs and the matter stands posted to **28-06-2024** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **28-06-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the EP will be heard and determined in your absence, exparte as per law.

SISTA SRINIVASA MURTY (VASU),
Advocate,
GF-A, GNR Apartments, Ram Nagar, Visakhapatnam-02. Cell: 9848191313.

పలుచోట్ల టిడిపి విజయోత్సవాలు

ప్రజాశక్తి -యంత్రాంగం

ఏడో వార్డులో

మధురవాడ : సార్వత్రిక ఎన్నికల విజయోత్సవాలను జివిఎంసి ఏడో వార్డు పరిధిలో శనివారం టిడిపి నాయకులు నాగోతి సూర్యప్రకాశరావు ఆధ్వర్యాన నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో ఉన్న వృద్ధులకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్‌నగర్‌లో ఉన్న శ్రీవెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి 164 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిళ్లా వెంకట్రావు, పిళ్లా నరసింగరావు, కానూరి అచ్యుతరావు, సోంపాత్రుడు, పోతిన ప్రసాద్, జనసేన నాయకులు నాగోతి నరసింహనాయుడు, పిళ్లా శ్రీను, తిరుమలరావు, జగుపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు బోయి వీధిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఆధ్వర్యాన శనివారం విజయోత్సవం నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి రావడం, స్థానిక ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావు అత్యధిక మెజారిటీతో గెలుపొందడంపై విజయోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తగరపువలసలో....

జివిఎంసి ఒకటో వార్డు పరిధి తగరపువలసలో పార్టీ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు ఆధ్వర్యాన మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొప్పల రమేష్, కృష్ణ, గరే సదానంద, డి.వెంకటేష్, గిడుతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కూటమి నాయకులు

క్యాంపస్ డ్రైవ్‌లో 27 మంది ఎంపిక

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక బాసర డిగ్రీ కళాశాలలో శనివారం హెటిరో ఫార్మసీ సంస్థ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో వివిధ ఉద్యోగాలకు డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు 27 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపల్ సిహెచ్ సురేష్ తెలిపారు. క్యాంపస్ డ్రైవ్‌లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ పూడి రమేష్, ప్రిన్సిపల్ సురేష్, ఎ.కేశవ, అధ్యాపకులు అభినందించారు. హెటిరో సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్లు నరేష్, రాజు పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ తదితరులు

వేసవిలో నువ్వు పంట మేలు

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని గ్రామాల్లో వేసవిలో నువ్వు పంటను వేస్తే రైతుకు అధిక లాభాలు ఇస్తుందని పద్మనాభం మండలం వ్యవసాయ శాఖాధికారి ఎంవి.చలం తెలిపారు. మండలంలో ఈ ఏడాది 320 ఎకరాల్లో నువ్వు పంటను వేసినట్లు చెప్పారు. పద్మనాభం, మద్ది, కృష్ణాపురం, వికె.పాలెం, పాండ్రంగి గ్రామాల్లో ఏటా వేసవిలో ఈ పంటను రైతులు సాగు చేస్తున్నారని వివరించారు. ఏప్రిల్ 2వ వారం నుంచి వేసవి దుక్కులతో ఈ పంటను వేస్తారని, 90 రోజుల్లో పంట రైతు చేతికి అందుతుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చన్నారు.

రామోజీరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీ రావు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

గాజువాక : రామోజీరావు మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

భీమునిపట్నం : ఎంవిపి.కాలనీలోని నివాసంలో రామోజీరావు చిత్రపటానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కోరాడ రాజబాబు, కొయ్య ప్రసాదరెడ్డి, గంటా నూకరాజు, పివి.నరసింహం పాల్గొన్నారు.

మండలంలోని సింగనబంద పంచాయతీ కృష్ణంరాజుపేటలోని తన నివాసంలో డిఎల్‌డిఎ చైర్మన్ గాడు వెంకటప్పడు సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడు వెంకట నారాయణ, నాయకులు గుడ్డాల ఎల్లయ్య, గాడు తాతినాయుడు, మజ్జి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి ఒకటో వార్డు పరిధి కొత్తపేటలో టిడిపి నాయకులు పిట్ట సురేష్ సంతాపం వ్యక్తం జేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భీమవరపు ప్రకాష్, రవి కుమార్, రాంబాబు, సాయి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఆరిలోవ : రామోజీరావుకు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యాన 12వ వార్డు టిడిపి కార్యాలయం వద్ద నివాళులర్పించారు. 9, 10, 11, 12, 13 వార్డుల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రామోజీరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి అప్పలరాజు, బుడుమూరు గోవిందు, గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, ముగడ రాజారావు, మూది అప్పారావు, దువ్వి తాతారావు, నిమ్మి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం : ఎమ్మెల్యే గణబాబు స్వగృహంలో రామోజీరావు చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభ మండల కుంతీ మాధవస్వామి పాత్రికేయుల సంస్థ ఆధ్వర్యాన రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కె.సత్యనారాయణ, సభ్యులు ఎ.దేవుడు, కె.తులసీదాస్, బి.ప్రసాదు, ఎం.రవి, టి.ఎర్రయ్య పాల్గొన్నారు.

పెందుర్తి : బాలాజీ హోటల్ అధినేత రాము ఆధ్వర్యాన నాయుడుతోట రామోజీరావుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గండి బాబ్జి, బల్ల శ్రీనివాసరావు, కన్నా, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పిఎం.పాలెం : మధురవాడ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యుల ఆధ్వర్యాన మధురవాడ శిల్పారామంలో రామోజీరావు సంతాపసభ నిర్వహించారు. రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

అనకాపల్లి : ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు ఆకాల మరణం రాష్ట్రానికే కాకుండా దేశానికి తీరని లోటని మాజీ మంత్రి కొణతాల రామకష్ణ అన్నారు. రామోజీరావు మరణం పట్ల ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రామోజీరావు గొప్ప మానవతావాదని కొనియాడారు.

తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ రామోజీరావుని వ్యక్తిగతంగా జగన్ టార్గెట్ చేశారని, లొంగదీసుకోవడానికి ప్రయత్నాలు చేసినప్పటికీ ఎక్కడ ఆయన రాజీ పడలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొణతాల వెంకటరావు, బొడ్డేడ మురళి, మల్ల గణేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పట్టణంలోని రింగ్ రోడ్‌లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో రామోజీరావుకు ఘనంగా అంజలి ఘటించారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, ఆయా పార్టీల నాయకులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మల్ల సురేంద్ర, బొడ్డేడ జోగినాయుడు, బుద్ద రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలోని నెహ్రూ చౌక్ జంక్షన్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రామోజీరావు చిత్రపటానికి అనకాపల్లి అఖిలపక్ష నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పలు పార్టీలు, సంఘాల నాయకులు కొణతాల హరినాథ్ బాబు, రాజాన దొరబాబు, సూదికొండ మాణిక్యాలరావు, కట్టమూరి నూక అప్పారావు, బుగిడి నూక అప్పారావు, వలివి రెడ్డి వాసు, కనిశెట్టి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సంతాప సభలో మాట్లాడుతున్న జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

కోటవురట్ల: రామోజీరావు మృతి పట్ల శనివారం స్థానిక పత్రికా ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు రాష్ట్రాలకు వివిధ సంస్థల ద్వారా చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు డి.అప్పారావు, ఈశ్వరరావు, ప్రతినిధి నాగు, కృష్ణ, నూకరాజు, గోవింద పాల్గొన్నారు.

నక్కపల్లి: రామోజీరావుకు తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు నక్కపల్లిలో రామోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రామోజీరావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడ్డూరి లోవరాజు, నున్న కాశీ, కొత్త శ్రీను, చిలువూరి రామరాజు తదితరులు పాల్గొన్నారు .

నర్సీపట్నం టౌన్: క్రమశిక్షణకు మారుపేరైన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి వేణు అన్నారు. జాప్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి యూనియన్ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పులిగా రామ్మోహన మురళి, కార్యదర్శి లంక శివకుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కోట్ని రాజశేఖర్, కార్యదర్శి జెట్టి శంకర్, గౌరవ అధ్యక్షుడు గొర్లె రాజు, కోటిబాబు, రహీం, మహేష్, ఎల్ వి రమణ, శివ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : జనసేన విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. పత్రికా రంగంలో రారాజు రామోజీరావు అని కొనియాడారు. ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్య వారధిగా ఉంటూ గడిచిన 50 సంవత్సరాలుగా పత్రిక, మీడియా రంగంలో తనదైన ముద్ర రామోజీ వేశారన్నారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో..

టిడిపి విశాఖ జిల్లా కార్యాలయంలో రామోజీరావు చిత్రపటం వద్ద పార్టీ నాయకులు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు. రామోజీ మృతి తనను ఎంతగానో కలచి వేసిందని తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్ ఓ ప్రకటనలో తెలిపారు.

ఎంవిపి.కాలనీ : టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పట్టాభి రామ్ ఆధ్వర్యంలో ఎంవిపి.కాలనీలోని విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు రామోజీ చిత్రపటం వద్ద నివాళ్లర్పించారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని ఒడ్డిమెట్ట జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందాడు. విశాఖ నుంచి రాజానగరం వెళ్తున్న లారీ ఒడ్డిమెట్ట దగ్గరకు వచ్చేసరికి ఆగిఉన్న లారీని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బీహార్‌కు చెందిన లారీ డ్రైవర్ కౌశల్ కుమార్ (22) మృతి చెందాడు. లారీ ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఎఎస్ఐ రాజు కేసు నమోదు చేశారు.

వైర్డ్ యాక్సెస్ పరికరాల ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

అవంతిలో వర్క్‌షాప్

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ విభాగంలో విశాఖ బిఎస్ఎన్ఎల్ సహకారంతో "వైర్డు యాక్సెస్ నెట్‌వర్క్ (ఆప్టికల్ ఫైబర్ కమ్యూనికేషన్)పై శనివారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ విశాఖ డిజిఎం డాక్టర్ ఎం.సత్యవరప్రసాద్ మాట్లాడుతూ, నైపుణ్యాభివృద్ధిలో బిఎస్ఎన్ఎల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఎలా కీలక పాత్ర పోషిస్తున్నదీ, 5జి సాంకేతికతకు ఫైబర్ ఆప్టిక్ కమ్యూనికేషన్ ఎలా ఉపయోగ పడుతుందో వివరించారు. వైర్డ యాక్సెస్ పరికరాలు పనిచేసే విధానాన్ని బిఎస్ఎన్ఎల్ నిపుణులు ఆచరణాత్మకంగా చూపించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, ఇసిఇ విభాగాధిపతి వి.శివభాస్కరరావు మాట్లాడారు. వర్క్‌షాప్‌లో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధనం... వృథా వ్యయం...

ఇంజినీరింగ్ అధికారుల్లో కొరవడిన ముందుచూపు
గాజువాకలో మళ్లీ నిర్మిస్తున్న డ్రెయిన్లు

కొత్తగా చేపట్టిన కాలువ పనులు

2023లో కాలువ పనుల కోసం వేసిన శిలాఫలకం

ప్రజాశక్తి -గాజువాక

'రాజుల సొమ్ము రాళ్లపాలు' అనే సామెతలా ఉంది ప్రస్తుత జివిఎంసి ఇంజినీరింగ్ అధికారుల తీరు. వారి ముందుచూపు కొరవడిన నిర్ణయాలతో ప్రజల సొమ్ము వృథా అవుతోంది. జివిఎంసి గాజువాక జోనల్ కార్యాలయం ఎదురుగా 100 అడుగుల రోడ్డును ఆనుకొని గతంలో రెండు అడుగుల కాలువ, ఐదు అడుగుల ప్లాట్‌ఫారం నిర్మాణం చేపట్టారు. మూడేళ్ల క్రితం దీనికి రూ.20 లక్షలు ఖర్చు పెట్టారు. దీంతో ప్లాట్‌ఫారం, కాలువ అందంగా తయారయ్యాయి. ఇంజినీరింగ్ అధికారులకు ప్రజల నుంచి మంచి ప్రశంసలు కూడా అందాయి. కానీ ఆ రెండు అడుగుల కాలువ ద్వారా పై నుంచి వచ్చే వర్షపు నీరు ప్రవహించడానికి వీలు లేకుండా పోయింది. కాలవల్లో నీరు నిలవ ఏర్పడుతోంది. దీంతో సమస్య మొదటికి వచ్చింది. కనీసం రంగులు కూడా పాడవని ఆ ప్లాట్ ఫారాలను ఇప్పుడు తొలగించారు. వాటి స్థానంలో అయిదు అడుగుల వెడల్పుతో కాలువ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ మేరకు ముందుగానే ఇంజినీరింగ్ అధికారులు డిజైను తయారుచేసి ఉంటే ప్రభుత్వ ధనం రూ.20 లక్షలు వృథా అయ్యేది కాదు కదా అని పలువురు అభిప్రాయపడుతున్నారు. అప్పుడు పనులు చేసినప్పుడు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. మరలా ఇప్పుడు పనులు చేపట్టడంతో మళ్లీ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. నిత్యం తవ్వడం, పనులు చేయడం తదితర పనులతో స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సిపిఎం నాయకులు ఎన్.రాజేంద్రప్రసాద్ కూడా తీవ్రంగా ఖండించారు. చాలాసార్లు రోడ్డు తవ్వడం, మరలా అభివృద్ధి చేయడం వంటి పనులతో భారీ మొత్తంలో ప్రజల సొమ్ము వృథా అవుతోందన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా చూడాలని కోరుతున్నారు.

దీనిపై ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రసాద్‌బాబును వివరణ కోరగా, ప్రస్తుతం రెండు అడుగులు వెడల్పుతో ఉన్న డ్రెయినేజీలో నీరు ప్రవహించకపోవడంతో మరలా వెడల్పు చేయాల్సి వచ్చిందని తెలిపారు.

నీట్ ర్యాంకర్లను సన్మానిస్తున్న ఆకాష్ ప్రతినిధులు

నీట్ ర్యాంకర్లకు సన్మానం

ప్రజాశక్తి-సీతమ్మధార : ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ విద్యార్థులను అక్కయ్యపాలెం వద్దగల కాలేజీలో సత్కరించారు. 696 మార్కులతో 2519 ర్యాంకు సాధించిన సత్యశ్రీ సహా 32 మంది విద్యార్థులకు తెల్లకోటు, పుష్పగుచ్చం, మెమెంటో, పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆకాష్ విద్యాసంస్థల డిప్యూటీ డైరెక్టర్ ఆర్‌విఎస్.మూర్తి మాట్లాడుతూ, దేశంలో మంచి ర్యాంకులు సాధించడంలో ఆకాష్ విద్యార్థులు ముందంజలో ఉన్నారు. ఆల్ ఇండియా లెవెల్‌లో 20 ఉత్తమ ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటారని తెలిపారు. విశాఖలో 13 మంది విద్యార్థులు పదివేల లోపు ర్యాంకులు సాధించి సంస్థ ప్రతిష్టను నిలబెట్టారన్నారు. ఈ సందర్భంగా విజయోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ ఈశ్వర్‌ప్రసాద్, నిశాంత్ మిశ్రా, బ్రాంచ్ హెడ్ రాజేష్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఘనంగా వేద మాత గాయత్రీదేవి ద్వితీయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-పెందుర్తి : నాయుడుతోటలోని వేదమాత గాయత్రీ దేవి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యాన ప్రత్యేక హోమాలు జరిపారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యాన భారీ అన్న సమారాధన నిర్వహించారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, స్థానిక టిడిపి నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

గీతంలో పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి -మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గీతం రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ వి.నందూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్, సైన్స్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, లా, సామాజిక శాస్త్ర విభాగాలలో పిహెచ్‌డి ఫుల్‌టైమ్ ప్రవేశాలకు గీతం రీసెర్చి ఎంట్రన్స్ టెస్ట్ (గ్రేట్)ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలో లభించే మార్కుల ఆధారంగా వ్యక్తిగత ఇంటర్వ్యూలను నిర్వహించి అర్హులైన వారికి ప్రవేశం కల్పిస్తామని వివరించారు. ఆసక్తి గల వారు గీతం వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకుని జూలై 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

ఎమ్‌వివిఎస్.మూర్తి రీసెర్చి ఫెలోషిప్

గీతంలో పిహెచ్‌డి ప్రవేశాలు పొందిన వారిలో ప్రతిభ గల వారిని ఎంపిక చేసి వారికి నెలకు రూ.40 వేలు చొప్పున డాక్టర్ ఎమ్‌వివిఎస్.మూర్తి ఎక్సలెన్స్ రీసెర్చి ఫెలోషిప్‌ను మూడేళ్ల పాటు అందజేస్తామని తెలిపారు. గీతం జూనియర్ ఫెలోషిప్ కింద నెలకు రూ.25 వేలు పరిశోధనా కాలంలో అందిస్తామని పేర్కొన్నారు.

డిసిఎంఎస్ పదవికి పాండ్రంకి అప్పారావు రాజీనామా

ప్రజాశక్తి -ఆనందపురం : సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఓటమి చెందడంతో విశాఖపట్నం జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) పదవికి ఆనందపురం మండలం నేలతేరు గ్రామానికి చెందిన పాండ్రంకి అప్పారావు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆనందపురం కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా విధులు నిర్వహిస్తున్నారు.

క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలి

ప్రజాశక్తి -గాజువాక : క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలని హైకోర్టు న్యాయవాది అండిబోయిన లక్ష్మి సూచించారు. ఫోర్త్ ఏపి స్టేట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2024, సిక్స్త్ ఏపీ స్టేట్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ -2024 పోటీలను హెచ్‌బి కాలనీ సిడబ్ల్యుసిలో శనివారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఈ నెల 8, 9 తేదీలలో సిడబ్ల్యుసి హౌసింగ్ బోర్డు కాలనీలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్, మాస్టర్ కేటగిరీ తదితర విభాగాలలో పాల్గొంటారని చెప్పారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్ ప్రదానం చేస్తామన్నారు. స్టేట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను నేషనల్ పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అండిబోయిన అప్పారావు, పేర్ల సత్యారావు, కోదండరావు, వి.అప్పారావు, సిహెచ్ అప్పలరాజు, రాంబాబు, శ్రీను, రామలక్ష్మి, విజయలక్ష్మి, రమేష్, సత్యనారాయణ, జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న లక్ష్మి

అప్పన్న దర్శనానికి గణబాబు పాదయాత్ర

అప్పన్న దర్శనానికి పాదయాత్రగా వెళ్తున్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి -గోపాలపట్నం : విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పెతకంశెట్టి గణబాబు హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా గోపాలపట్నంలోని ఆయన స్వగృహం నుంచి శనివారం ఉదయం సింహాచలం వరకు పాదయాత్రగా వెళ్లారు. కార్యకర్తలు, నాయకులతో కలిసి వెళ్లిన ఆయన శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో విజయం సాధిస్తే పాదయాత్ర ద్వారా స్వామి దగ్గరకు వస్తానని మొక్కుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత మౌర్యసింహ, కార్పొరేటర్లు దాడి వెంకటరమణ, బొమ్మిడి రమణ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

11న ఎంవిఆర్‌లో జాబ్‌మేళా

ప్రజాశక్తి -గాజువాక : గాజువాకలోని ఎంవిఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 11వ తేదీన జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ఎన్ లేబొరేటరీకి చెందిన కంపెనీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. బిఎస్‌సి ఉత్తీర్ణులైన వారు ఆ రోజు ఉదయం 9:30 గంటలకు బయోడేటా, రెండు ఫోటోలు, సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

జాబ్ మేళాలో 190 మంది ఎంపిక

ప్రజాశక్తి -సీతమ్మధార : ముస్లిం ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన శనివారం అక్కయ్యపాలెం షాదిఖానాలో నిర్వహించిన ఉచిత మెగా జాబ్ మేళాలో 190 మంది ఎంపికైనట్లు విశాఖ ముస్లిమ్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ అల్ హజ్ రహమతుల్లాహ్ బేగ్ తెలిపారు. ఇంటర్వ్యూలకు 350 మంది హాజరైనట్లు చెప్పారు. జొమాటో, కెవెల్ గ్రూప్, ఐఎఫ్‌బి, అమెజాన్ కంపెనీలు హాజరై 10, ఇంటర్, డిగ్రీ, ఇతర అర్హతలు గల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

కుంతీమాధవస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- పద్మనాభం : పద్మనాభం అనంతపద్మనాభ స్వామి ఆలయంలో ఉన్న కుంతీ మాధవస్వామిని ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ శనివారం దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయ ప్రకారం పురోహితులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎంపిటిసి కె.లక్ష్మి మాజీ ఎంపిపి గోపిబాబు, నాయకులు అప్పారావు, రమణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు సన్మానాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

పెందుర్తి : పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబును తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్, ఎఎన్ఎమ్ హెచ్‌వి హెచ్‌సిహెచ్ఓ అసోసియేషన్, నాలుగో తరగతి ఉద్యోగుల ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసాచార్యులు, ఎఎన్ఎమ్ హెచ్‌వి హెచ్‌సిహెచ్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.వెంకటలక్ష్మి, ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ చంద్రశేఖర్ యాదవ్, నాయకులు శేషుబాబు, రత్నం, రమణ, రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును శనివారం పలువురు సన్మానించారు. సన్మానం చేసిన వారిలో గాజువాక వర్తక సంఘం నాయకులు, బిజెపి నాయకులు మేడపాటి రవీందర్, పోలిమేర శ్రీనివాసరావు, దానేష్, దేనంకొండ కృష్ణంరాజు, దేనంకొండ పావని, బాల రాజేశ్వరరావు, వసంత వర్మ, పూసపాటి సంతోష్ కుమార్ రాజు ఉన్నారు.

పంచకర్లను సన్మానిస్తున్న తెలుగునాడు మెడికల్ సభ్యులు

రైల్వే స్టేషన్‌లో 'టాయిలెట్' కష్టాలు

- 2021 ఆగస్టులో ముగిసిన కాంట్రాక్టు
- నాటి నుండి మరుగుదొడ్ల నిర్వహణ కరువు
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

ప్రజాశక్తి - యలమంచిలి

నిత్యం 2వేల మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగించే యలమంచిలి రైల్వే స్టేషన్‌లో టాయిలెట్స్ నిర్వహణ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. స్టేషన్‌లో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ కాంట్రాక్టు 2021 ఆగస్టులో ముగిసిపోగా, నాటి నుండి వీటి నిర్వహణ గాలికొదిలేశారు. యలమంచిలి రైల్వే స్టేషన్ నుండి ఇటు విశాఖకు అటు రాజమండ్రి వైపు ప్రయాణించే వారి సంఖ్య నిత్యం వేలల్లో ఉంటుంది. వీరితో పాటు విశాఖ - తుని ప్రాంతాల నుంచి యలమంచిలిలో ఉద్యోగం, వ్యాపారం చేసుకొనే వారి సంఖ్య కూడా తక్కువేమీ కావు. నిత్యం సుమారు రెండువేల మందికి పైగా ఈ స్టేషన్ నుండి ప్రయాణిస్తూ ఉంటారు. అంతటి ప్రాధాన్యత గల స్టేషన్లో కనీసం మరుగు సౌకర్యం లేని దుస్థితి పట్ల ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూరప్రాంతాలు వెళ్లే వారికి, వచ్చే వారు కాలకృత్యాలు తీర్చుకొనే అవసరం తప్పని సరి. అయితే యలమంచిలి స్టేషన్లో మాత్రం అటు వంటి సౌకర్యాలేమీ లేకపోవడం పట్ల ప్రయాణికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

కంపుకొడుతూ అధ్వానంగా ఉన్న టాయిలెట్

తలుపులు ఊడిపోయిన రైల్వే స్టేషన్‌లో మరుగుదొడ్లు

2021లో ముగిసిన కాంట్రాక్టు

నిజానికి స్టేషన్‌కు ఉత్తర భాగంలో స్త్రీ, పురుషులకు వేరు వేరుగా పే అండ్ యూజ్ టాయిలెట్స్ నిర్మించారు. వాటిని వాడుకున్న వారు మూత్ర విసర్జనకు రూపాయి, మల విసర్జనకు రెండు రూపాయలు, స్నానానికి 5 రూపాయిలు చెల్లించి ఉపయోగించుకోవాలి. ఈ మరుగుదొడ్ల నిర్వహణకు కాంట్రాక్టర్‌ను కూడా నియమించారు. కాంట్రాక్ట్ గడువు 2021 ఆగస్టు 31తో ముగియడంతో అతగాడు వెళ్లి పోయాడు. అప్పటి నుండి ఈ మరుగుదొడ్ల నిర్వహణ లేక ఉపయోగించడానికి వీల్లేకుండా ఉన్నాయి.

స్టేషన్ సూపరింటెండెంట్ వివరణ

స్టేషన్లోని మరగుదొడ్ల నిర్వహణ విషయమై సూపరింటెండెంట్‌ను వివరణ కోరగా... ఏడాది కాలంగా అవి తుని సూపర్‌వైజర్ పర్యవేక్షణలో ఉన్నాయని, స్వీపర్లు కూడా తుని నుండే వస్తుంటారని చెప్పారు. టాయిలెట్స్ నిర్వహణకు తమకు ఎటువంటి సంబంధమూ లేదని, కంప్లైంట్ ఏదైనా ఉంటే బుక్‌లో రాసి వెళ్లవచ్చని తెలిపారు.

ఎపిఐడబ్ల్యుఎ బోర్డు చైర్మన్ పదవికి దిలీప్ కుమార్ రాజీనామా

ప్రజాశక్తి-అనకాపల్లి

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ ఓటమి చెందిన నేపథ్యంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ (ఎపిఐడబ్ల్యుఎ) బోర్డ్ చైర్మన్ పదవికి ఈ నెల 6వ తేదీన రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఆంధ్రప్రదేశ్ మౌలిక వసతులు పెట్టుబడుల (పోర్టులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ తనను ఈ పదవి ద్వారా గౌరవించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి ఒక్కరి శ్రేయస్సును కోరుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డని ఆయన పేర్కొన్నారు. ఇదివరకు ఎన్నడూ ఆలోచించని రీతిలో పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం తపించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. తమ నాయకుడు ఎప్పటికీ జగన్మోహన్ రెడ్డని ఆయన నాయకత్వంలో మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ పునఃస్థాపన కచ్చితంగా ఉంటుందని తెలిపారు.

ప్రజలతో మాట్లాడుతున్న జనసేన నాయకులు సతీష్

వాగ్దానాలు నిలబెట్టుకుంటాం

ప్రజాశక్తి - యలమంచిలి

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని జనసేన నాయకులు సుందరపు సతీష్ అన్నారు. యలమంచిలిలో జనసేన అఖండ విజయం సాధించిన సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం వార్డును శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సుందరపు సతీస్ మాట్లాడుతూ ప్రచారంలో వాగ్దానం చేసిన విధంగా వార్డులోని వీధిరోడ్లు నిర్మిస్తామన్నారు. ఆయన వెంట జనసేన, తెలుగుదేశం కార్యకర్తలు రవి, సత్యనారాయణ, ఆడారి ఆదిమూర్తి తదితరులున్నారు.

రాజును కలిసిన మీ సేవా ఆపరేటర్లు

ప్రజాశక్తి-చోడవరం

చోడవరం శాసనసభ్యునిగా ఎన్నికైన కెఎస్ఎన్ఎస్ రాజుని నియోజకవర్గ మీసేవ ఆపరేటర్లు శనివారం కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం మీసేవ ఆపరేటర్లు గత ఐదేళ్లుగా పడిన ఇబ్బందులను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ మీసేవ ఆపరేటర్ల కోసం తన వంతు కృషి చేస్తానని, పాదయాత్రలో టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్ ఇచ్చిన మాటని నెరవేర్చేలా చూస్తానని చెప్పారు. ఆపరేటర్లు పడుతున్న ఇబ్బందులను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట, రావికమతం, బుచ్చయ్యపేట, చోడవరం మండలాలకు చెందిన మీసేవ ఆపరేటర్లు ఎంవిహెచ్ ప్రసాద్, అనంతపల్లి శ్రీను, బైన భవాని శంకర్, అప్పారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం విడ్డూరం

ప్రజాశక్తి -అనకాపల్లి

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శాంతిభద్రతలు, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, బుద్ధ నాగ జగదీశ్వరరావు ఎద్దేవా చేశారు. పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తన 5 సంవత్సరాల పాలనలో టిడిపి శ్రేణులపై అరాచకాలు, విధ్వంసాలు, కక్ష సాధింపులకు తెగబడి, ఆస్తులు నష్టపరిచారని గుర్తు చేశారు. హత్యలు చేశారని, ఊర్లకు ఊర్లు బహిష్కరించారని, ఇంతటి విధ్వంసాన్ని సృష్టించిన జగన్ ఒక్క రోజులోనే రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందని అభూత కల్పన మాటలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించడం దారుణమన్నారు. ఇప్పటికీ అతని పెత్తందారీ విధానంలో మార్పు రాలేదని, తాడేపల్లి ప్యాలెస్‌లో గెలిచిన అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి కనీసం కుర్చీలు కూడా వేయకుండా అవమాన పరచి అహంభావం చూపించారని పేర్కొన్నారు. ఈవీఎంలలో ఎన్నికల్లో ఏదో జరిగిందని వైసీపీ శ్రేణులను ఇంకా నమ్మించడానికి చూస్తున్నాడన్నారు. తన విధానాల వల్ల, ఒంటెద్దు పోకడ వల్ల, నియతృత్వధోరణి వల్ల, రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేయడం వల్ల అన్ని వర్గాలకు అన్యాయం చేయడం వల్లే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని గ్రహించక పోవడం అతని అరాచకత్వానికి మరో నిదర్శనమన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు

కెఎస్ఎన్ఎస్.రాజుకు వాకర్స్ క్లబ్ సన్మానం

ప్రజాశక్తి-చోడవరం

చోడవరం శాసనసభ్యులుగా ఎన్నికైన కెఎస్ఎన్ఎస్ రాజును. వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ చోడవరాన్ని వ్యాపారపరంగా పరిశ్రమలేర్పాటు చేసేందుకు కృషి చెస్తున్నామని చెప్పారు. పట్టణంలో వ్యాపారాలు సజావుగా చేసుకోవచ్చన్నారు. రహదారి విస్తరణ ఎవరికి ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు, ప్రధాన కార్యదర్శి జాజుల జగ్గారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డేవిడ్, దేవానంద్, చినబాబు, ఆర్.కన్నం నాయుడు, పైడారావు, జి.అప్పారావు, జి.నాగేశ్వరరావు, సుధీర్, బ్రహ్మాజీ, పి.రాజశేఖర్, టీవీ రమణ, పి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఎన్నికైన రాజును సత్కరిస్తున్న వాకర్ క్లబ్ సభ్యులు

టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-అనకాపల్లి

గూగుల్ ఫారం ద్వారా ఆన్లైన్లో ఒకటి నుంచి పదవ తరగతి విద్యార్థులకు మే ఒకటి నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన ఆన్లైన్ సమ్మర్ సీజన్ టాలెంట్ టెస్ట్ 2024లో 232 మంది విద్యార్థులు పాల్గొనగా మూడు క్యాటగిరిలో విజేతలైన విద్యార్థులకు శనివారం స్థానిక సైన్ అండ్ షార్ప్ పాఠశాలలో బహుమతుల ప్రదానం జరిగింది. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గ్రీన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాస్టర్ చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కేటగిరీలో డిఏవి పబ్లిక్ స్కూల్‌కు చెందిన బుద్ధ గ్రీష్మ ప్రథమ స్థానం, కసింకోట సెయింట్ జాన్స్ స్కూలుకు చెందిన మాదేటి రిషిత ద్వితీయ స్థానం, చోడవరం భాష్యం స్కూల్‌కు చెందిన డి అంకిత మూడో స్థానం, జూనియర్స్‌లో సైన్ అండ్ షార్ప్ పాఠశాలకు చెందిన పేలూరి కోమలి ఒకటవ స్థానం, బెంగళూరు శ్రీ చైతన్య స్కూలుకు చెందిన జంగాల సాయి యశస్వి రెండో స్థానం, కసింకోట వివేకానంద స్కూలుకు చెందిన బి సిద్ధార్థ మూడో స్థానం, కిడ్స్ కేటగిరీలో నర్సీపట్నం నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి లాలం రిషి ఒకటవ స్థానం, ద్వితీయ, తతీయ స్థానం సైన్ అండ్ షార్ప్ స్కూలుకు చెందిన ఎన్ దరహాస, బి బేబీ జితేష్ కైవసం చేసుకున్నారు. రాష్ట్ర ఉత్తమ సైన్స్ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బికెవి గోవిందరావు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కే నరసింహారావు, కే గోవిందరాజులు, దువ్వాడ రైల్వే స్టేషన్ మాస్టారు ఆడారి గోవిందరావు ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరిగాయి.

బహుమతులు పొందిన విద్యార్థులు

పార్లమెంట్‌లో బలమైన ప్రతిపక్షంగా ఇండియా వేదిక

ఏపిసిసి ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న

ప్రజాశక్తి -అనకాపల్లి

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వంలో గత ఎన్నికల కంటే అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం ద్వారా ఇండియా వేదిక పార్లమెంట్లో బలమైన ప్రతిపక్షంగా ఏర్పడిందని ఏపిసిసి ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న పేర్కొన్నారు. స్థానిక విజయ రెసిడెన్సిలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 9లక్షల 50వేల ఓట్లు సాధించడంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల కృషి ఎంతైనా అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం లేని నేపథ్యంలో పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి సమస్యల కోసం పోరాడుతూ కాంగ్రెస్ ఆశయ సాధనకు, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. నియంత జగన్మోహన్ రెడ్డిని గద్దె దించడంలో షర్మిల పాత్ర కీలకమన్నారు. 2029 ఎన్నికల్లో షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో అధికారాన్ని కైవసం చేసుకుంటామన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి గూనూరు వెంకటరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా జోడోయాత్ర చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడంలో ఎన్నికల్లో 100 సీట్లు కాంగ్రెస్ గెలుచుకుందన్నారు.

తీర్మానాలు

జాతీయ కాంగ్రెస్ కేంద్రంలో బలమైన ప్రతిపక్షంగా ఏర్పడడంలో కీలకపాత్ర పోషించిన రాహుల్ గాంధీ, ఖర్గేలకు ధన్యవాదాలు తెలుపుతూ, షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో ఓటు శాతం పెరిగినందుకు సమావేశం తీర్మానాలు చేసింది. షర్మిలపై కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర అధ్యక్షులు కే రాకేష్ రెడ్డి, సుంకర పద్మశ్రీ అసత్య ఆరోపణలు చేస్తూ మాట్లాడ్డానికి ఖండించారు. సమావేశంలో పార్టీ నాయకులు కూండ్రపు అప్పారావు, మలపురెడ్డి కోటేశ్వరరావు, టి.రమణ, ఎం చక్రవర్తి, వి రాము, ఆర్ఆర్ నాయుడు, దత్తు, పి కొండలరావు, బోయిన భానుమూర్తి యాదవ్, శ్రీనివాస్

మాట్లాడుతున్న ఏపిసిసి ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న

విజయ్‌కుమార్‌ను సత్కరిస్తున్న టిడిపి నేత ప్రగడ నాగేశ్వరరావు

గెలిపించిన నాయకులకు సుందరపు కృతజ్ఞతలు

ప్రజాశక్తి -అచ్యుతాపురం

ఎన్నికల్లో తనను గెలిపించడానికి అహర్నిశలు కృషి చేసిన మాజీ ఎంపీ పప్పల చలపతిరావుకు, ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావుకు, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ లాలం భవాని భాస్కర్‌కు ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన సుందరపు విజయ్ కుమార్ తన కృతజ్ఞతలు తెలిపారు. విజయకుమార్ శనివారం స్వయంగా తన అనుచరులతో కలిసి చలపతిరావును, నాగేశ్వరరావును, భవాని భాస్కరరావును కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి తన గెలుపుకు పనిచేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎలమంచిలి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా డిఎస్పి కేవీ సత్యనారాయణ కలిసి సాలువా కప్పి అభినందనలు తెలిపారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ అచ్యుతాపురం మండల శాఖ అధ్యక్షుడు జనపరెడ్డి నరసింగరావు తదితరులు కలిసి ఎన్నికలలో కష్టించి ప్రచారం చేసి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపునకు అహర్నిశలు పనిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

వెంకటరమణకు ప్రశంసాపత్రం ఇస్తున్న ఎస్‌పి మురళీకృష్ణ

వెంకటరమణకు ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట

బుచ్చయ్యపేట పోలీస్ కానిస్టేబుల్ జి.వెంకటరమణకు అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ అభినందన ప్రశంసా పత్రాన్ని శనివారం అందజేశారు. సార్వత్రిక ఎన్నికలలో మండలంలో ఎటువంటి వివాదాలు, గొడవలు జరగకుండా కృషి చేసినందుకు గాను అభినందిస్తూ ఈ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో సిఐ అప్పలనాయుడు, బుచ్చయ్యపేట ఎస్ఐ డి ఈశ్వరరావు, సహచర సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - కశింకోట

మండలంలోని వెదురుపర్తి గ్రామంలో శ్రీదుర్గాదేవి అమ్మవారి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు రత్నాకర్‌ను ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధనను రత్నాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ నాయకులు పాల్గొన్నారు.

భోజనాలు వడ్డిస్తున్న టిడిపి నాయకులు దాడి రత్నాకర్

పంచాయతీ పారిశుధ్య కార్మికులకు

బకాయిపడ్డ జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలో వివిధ పంచాయితీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు బకాయి పడ్డ జీతాలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయితీ అండ్ స్వచ్ఛ భారత్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర నాయకులు కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాల్లో కన్న తల్లి చేయని సేవ గ్రామంలో చేస్తూ తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పని చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వారి ప్రాణాలు కాపాడుతున్న పారిశుధ్య కార్మికులకు సార్వత్రిక ఎన్నికలు పేరు చెప్పి 2నుంచి 6నెలలు వరకు జీతాలు చెల్లించలేదని చెప్పారు. ఇలా అయితే వారి ఏమీ తిని బతుకుతారని ప్రశ్నించారు. ఒక్క పక్క ఆకలి, మరోపక్క ఇంటిఅద్దె, పిల్లలు స్కూల్స్ ఫీజులతో కార్మికులు కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కొత్త ప్రభుత్వమైనా కార్మికులపై వేధింపులు ఆపాలన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారులు దృష్టి సారించాలని, లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఏఐటీయూసీ కార్మికులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.


బండారును అభినందిస్తున్న టిడిపి నాయకులు

బండారుకు పలువురు అభినందనలు

ప్రజాశక్తి - పరవాడ

మాడుగుల ఎమ్మెల్యేగా గెలుపొందిన బండారు సత్యనారాయణమూర్తిని శనివారం ఆయన నివాసంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, పరవాడ గ్రామం తెలుగుదేశం అధ్యక్షులు పైల సన్యాసినాయుడు, మహిళా నాయకురాలు గండి లక్ష్మి, ప్రొఫెసర్ బండారు రవికుమార్, పిల్లా జగదీష్ (లారస్ ల్యాబ్స్), రెడ్డి నాయుడు (మెకానిక్), తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట

ప్రమాదంలో మృతి చెందిన బుచ్చయ్యపేట గ్రామానికి చెందిన టిడీపీ నాయకుడు గాడి పరసయ్య జ్ఞాపకార్థం శనివారం బుచ్చయ్యపేటలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వడ్డాది అమ్మ హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 50 మంది యువకులు రక్తదానం చేశారు. అనకాపల్లి టిడీపీ పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గోకవాడ కోటేశ్వరరావు, దొంకిన అప్పలనాయుడు, ఎంవివి సత్యనారాయణ, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, నాయకులు పాల్గొన్నారు

రక్తదానం చేస్తున్న యువకులు

పంచకర్లకు వియ్యపు చిన్నా శుభాకాంక్షలు

పరవాడ : పెందుర్తి నియోజకవర్గం శాసన సభ్యులుగా ఎన్నికైన పంచకర్ల రమేష్ బాబుని శనివారం టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్న మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పంచకర్లను కలిసి వియ్యపు చిన్నా

తాగునీటి బోర్ల నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

గాజువాక సిఎల్సి మినిస్ట్రీస్ సమకూర్చిన తాగునీటి బోర్ల నిర్మాణ పనులను మండలంలోని బుచ్చయ్యపేట, కరక, కొండపాలెం గ్రామాల్లో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి అవసరాలను తీర్చడానికి సిఎల్సి మినిస్ట్రీస్ వారు తమ సహకారాన్ని అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుంకర లక్ష్మి, ఎంవివి సత్యనారాయణ, ఎల్‌బి పురం సర్పంచ్ తామరాన సింహాద్రి అప్పన్న (దాసు), ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు దేవర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్తా

ప్రజాశక్తి -అచ్యుతాపురం

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని ఎలమంచిలి శాసన సభ్యులుగా నూతనంగా ఎన్నికైన సుందరపు విజయ్ కుమార్ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. అచ్యుతాపురంలో శనివారం విజయ్ కుమార్‌ను ఏపీసిపిఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కోరుకొండ సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎస్ ఉద్యోగులపై ఉన్న కేసులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఏపీసీపీఎస్ ప్రధాన కార్యదర్శి మోటూరు త్రినాథ స్వామి, అనకాపల్లి మండల సిపిఎస్ అధ్యక్షులు గౌరు నాయుడు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామిని దర్శించుకున్న పీలా

ప్రజాశక్తి-కశింకోట : కశింకోటలోని శ్రీఅభయ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా శనివారం పూజ కార్యక్రమం నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు, పీలా గోవింద సత్యనారాయణ, బిజెపి, జనసేన, టిడిపి నాయకులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, బుద్ధిరెడ్డి చిన్న, వేగి గోపికృష్ణ, సిద్దిరెడ్డి శ్రీను, కాండ్రేగుల సతీష్, తాకాసి కృష్ణ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెదురుపర్తి గ్రామంలో శ్రీదుర్గాదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల తదితరులు

ప్రజాశక్తి
ఆదివారం 9 జూన్ 2024

పునాది దశలోనే...

బాలికల వసతి గృహ నిర్మాణ పనులు

-మంజూరు కాని నిధులు
-వసతి లేక అవస్థలు పడుతున్న విద్యార్థినులు

ప్రారంభించిన శిలాఫలకం

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లిలో ప్రారంభించిన బాలికల వసతి గృహ నిర్మాణ పనులు నిధులు కొరతతో ఆదిలోనే అర్ధాంతరంగా ముగిశాయి. రూ.205.44 లక్షల ఆర్ ఎంఎస్ఏ అంచనా నిధులతో బాలికల వసతి గృహ భవన నిర్మాణ పనులకు గత ఏడాది జనవరి 30న అప్పటి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పనులు ఆదిలోనే నిలిచి పోయాయి. బాలికల వసతి గృహానికి మోక్షమెప్పుడని విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. నక్కపల్లిలో బాలికల వసతిగృహం నిర్మాణ పనులు ప్రారంభించడంతో స్థానిక బాలికల ఉన్నత పాఠశా లలో చదువుతున్న విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు ఎంతగానో ఆనందపడ్డారు. ఈ పాఠశాలలో చుట్టుపక్కల గ్రామాల నుండి పలువురు బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. ఆయా గ్రామాల నుండి బాలికలు రోజు పాఠశాలకు రాకపోకలు సాగిస్తుంటారు. వసతిగృహం నిర్మాణం చేపడితే చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు వసతి గృహంలో ఉండవచ్చు. అయితే భవన నిర్మాణ పనులు నిధులు కొరత లేమితో ఆదిలోనే నిర్మాణ పనులు నిలిచి పోవడంతో విద్యార్థినిలు తీవ్ర నిరాశ చెందుతున్నారు. భవన నిర్మాణ పనులు ప్రారంభించి, పునాది లెవెల్ వరకు మాత్రమే పనులు చేపట్టి పనులు నిలుపుదల చేశారు. భవన నిర్మాణానికి చేపట్టిన పునాది ప్రాంతమంతా ప్రస్తుతం చెత్త మొక్కలతో దర్శనమిస్తుంది. భవన నిర్మాణ పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ ఆదిలోనే పనులు నిలిపివేసినట్లు తెలిసింది. పనులు నిలుపుదల చేసి ఏడాదిన్నర కాలం అవుతున్నా నేటి వరకు పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత నైనా వసతి గృహం పూర్తి చేస్తారా లేదా అని విద్యార్థినిలు ఎదురుచూస్తున్నారు.

అర్ధాంతరంగా నిలిచిన వసతి గృహ నిర్మాణ పనులు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న బండారు సత్యనారాయణ

మోదకొండమ్మ ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మాడుగుల: మాడుగులలో ఈనెల 18వ తేదీన జరిగే మాడుగుల మోదకొండమ్మ జాతర మహోత్సవ గోడ పత్రికను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ ఆవిష్కరించారు. శనివారం మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి జాతరకు సంబంధించి ఆహ్వాన పత్రికను మాడుగుల నూతన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి ఆలయ కమిటీ చైర్మన్ అందించి ఆహ్వానం తెలియజేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనాధు శ్రీనివాసరావు (దేవరపల్లి శ్రీను), మోదకొండమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో బండారు ఉత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు.

మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న పోలీసులు

చీడిగుమ్మలలో పోలీసుల కవాతు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో చీడిగుమ్మల గ్రామంలో నర్సీపట్నం రూరల్ సిఐ హరి ఆధ్వర్యంలో ఎస్ఐ కృష్ణారావు శనివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ నెల 4న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా చీడిగుమ్మలలో తెలుగుదేశం, వైసిపి నేతల మధ్య తలెత్తిన ఘర్షణలు, దాడులతో కొట్లాటలకు దారి తీసిన విషయం తెలిసిందే. దీంతో గొలుగొండ ఎస్ఐ కృష్ణారావు గ్రామంలో శాంతి భద్రతలు దృష్ట్యా భద్రత కట్టుదిట్టం చేశారు. గ్రామంలో ఎటువంటి గొడవలు జరగకుండా అందరూ సయమనం పాటించాలని సూచించారు. అనంతరం, గుండుపాల, కె ఎల్లవరం, పప్పుశెట్టిపాలెం, గొలుగొండ, సాలిక మల్లవరం, పాకలపాడు, ఏటిగైరంపేట గ్రామాల్లో మార్చ్‌ఫాస్ట్‌లు నిర్వహించారు.

ఒరిగిన విద్యుత్ స్తంభాలు

వర్షానికి ఒరిగిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి- చీడికాడ:మండలంలోని పలు గ్రామాల్లో శు క్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి చెట్లు విరిగి విద్యుత్ వైర్లపై పడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి. గతంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు సమయంలో భూమిలో కాంక్రీట్ వేసేవారు. ప్రస్తుతం స్తంభాల ఏర్పాటులో కాంక్రీట్ వేయకపోవడంతో భారీ గాలి వీస్తే చాలు చాలాచోట్ల విద్యుత్ స్తంభాలు నేల పోతున్నాయి. మండలంలోని మంచాల నుండి గుంటి కొత్తూరు మీదుగా కోణం వెళ్లే రహదారిలో గుంటి కొత్తూరు సమీపాన ప్రధాన రహదారిపై తాటి చెట్టు విరిగి పడటంతో విద్యుత్ వైర్లు నేలకు ఒరిగి పోవడమే కాకుండా స్తంభాలు వాలిపోయాయి.పక్కనే మరో విద్యుత్ స్తంభం భూమి పైకి పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించి విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతంలో చెట్లను తొలగిస్తే ఇటువంటి ప్రమాదాలు జరగవని ఈ ప్రాంతీయులు తెలిపారు.

రావికమతంలో...

కూటమికి 8,618 ఓట్ల మెజార్టీ

ఒక్క తోటకూరపాలెంలోనే వైసిపికి ఆధిక్యం

ప్రజాశక్తి-కొత్తకోట:చోడవరం నియోజకవర్గం లోని ముఖ్య మైన రావికమతం మండలంలో టిడిపి ఆధిపత్యం ప్రదర్శించింది. వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ కంటే టిడిపి అభ్యర్థి కెఎస్ఎన్ఎస్ రాజుకు మండలంలో 8,618 ఓట్ల మెజార్టీ వచ్చింది. మండలంలో 28 పంచాయతీల్లో గాను 27 పంచాయతీల్లో టిడిపికి మెజారిటీ రాగా, ఒక్కతోటకూరపాలెం పంచాయతీలో మాత్రమే వైసిపికి కాస్త మెజార్టీ వచ్చింది.

మండలంలో 55 పోలింగ్ బూత్‌లు ఉండగా అందులో 53 పోలింగ్‌బూత్‌లలో టిడిపికి, 2 పోలింగ్ బూత్‌లలో వైసీపీకి మెజారిటీలు వచ్చాయి. గతంలో ఎమ్మెల్యే ఎన్నికలకు రావికమతం మండలం వైసిపికి సుమారు 3500 పైగా మెజారిటీ రాగా, ఈ ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో చక్రం తిప్పిన వైసిపి మండలంలోని 28 పంచాయతీల్లో 22 సర్పంచ్ స్థానాల్లోనూ, 18 ఎంపిటిసి స్థానాలకు గాను 10 ఎం పిటిసి స్థానాలను కైవశం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల సమయానికి కూటమి పుంజుకొని ఆధిపత్యం సాధించిం ది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మేజర్ పంచాయితీలైన కొత్తకోట, మేడివాడ, టి.అర్జాపురం. రావికమతం లలో అత్యధికంగా టిడిపి మెజారిటీని సాధించింది.

మండలంలో ములకలాపల్లిలో వైసీపీకి 296, టిడిపికి 352, ఓట్లు రాగా చీమలపాడులో వైసీపీ 312, టిడిపి 383, జెడ్ కొత్తపట్నం లో వైసీపీ 409, టిడిపికి 720, ధర్మవరం లో వైసీపీకి 90, టిడిపికి 171, గంపవానిపాలెంలో వైసీపీకి 558, టిడిపికి 618, జెడ్ బెన్నవరంలో వైసీపీకి 458, టిడిపికి 601, దొండ పూడిలో వైసీపీ 988, టిడిపి 1469, మేజర్ పంచాయతీ కొత్తకోటలో వైసీపీకి 2718, టిడిపికి 4086, కన్నంపేట వైసీపీకి 369, టిడిపికి 520, వమ్మవరంలో వైసీపీ 302, టిడిపి 534, మర్రివలస లో వైసీపీ 357, టిడిపి 532, మత్స్యవానిపాలెంలో వైసీపీ 438, టిడిపి 451, జి.చిడిపల్లిలో వైసీపీ 231, టిడిపి 381, పి.పొన్నవోలులో 515, టిడిపి 623, చిలకవానిపాలెం వైసీపీ 369, టిడిపి 456, టి అర్జా పురంలో వైసీపీ 1038, టిడిపికి 1561, కొట్నా బిల్లి లో వైసీపీ 284, టిడిపి 359, కవ్వగుంట లో వైసీపీకి 303, టిడిపి 367, కెబిపి అగ్రహారంలో వైసీపీ 257, టిడిపి 373, కొమిర మత్స్యపురం లో వైసీపీ 365, టిడిపి 312, చినపాచిలలో వైసీపీ 664, టిడిపి 1234, గుమ్మాలపాడులో వైసీపీ 312, టిడిపి 633, రావికమతంలో వైసీపీ 1122, టిడిపి 1752, గర్నికం లో వైసీపీ 410, టిడిపి 602, మేడివాడలో వైసీపీ 818, టిడిపి 1669, అప్పలమ్మపాలెం లో వైసీపీ 149, టిడిపి 279, మరుపాకలో వైసీపీ 746, టిడిపికి 1148, గుడివాడ లో వైసీపీ 143, టిడిపి 303, మట్టవానిపాలెంలో వైసీపీ 354, టిడిపి 570, పిల్ల వానిపాలెం లో వైసీపీ 191, టిడిపికి 408, గుడ్డిప లో వైసీపీ 535, టిడిపి 954, గొంపలో వైసీపీ 583, టిడిపికి 801, తట్టబందలో వైసీపీ 481, టిడిపికి 581, లక్ష్మి నర్సాపూరంలో వైసీపీ 216, టిడిపి 428, తోటకూరపాలెం లో వైసీపీ 881, టిడిపికి 725 ఓట్లు పడ్డాయి. ఈ విధంగా అన్ని పంచాయతీల్లో టిడిపి ఆధిక్యం ప్రదర్శించింది.

ఉపాధి కూలీలకు రోజు వేతనం రూ.600 చెల్లించాలి

ప్రజాశక్తి- అరకు లోయ: ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజు కూలి రూ.600 ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి జన్ని భగత్ రామ్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని దుమ్మగూడ గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశంలో సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూలీలతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మండలంలో పని చేస్తున్న ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం రోజు కు రూ.300 కూలి ఇస్తున్నామని చెపుతున్నా అది అమలు కాలేదన్నారు. కూలి తక్కువ పని ఎక్కువగా ఉండడంతో గిట్టుబాటు కాక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో పే స్లిప్పులు ఇచ్చే వారని, ప్రస్తుతం ఇవ్వలేదన్నారు. ఎండవేడికి ప్రభుత్వం ఉపాధి కూలీలకు టెంట్లు ఏర్పాటు చేసి మజ్జిగ మంచినీరు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 30 శాతం వేసవి అలవెన్స్ ఇచ్చి ఆదుకోవాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి పనిచేసిన కూలీలకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రారంభిస్తున్న సర్పంచ్, తదితరులు

పంచాయతీ ట్రాక్టర్ ప్రారంభం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని రాజయ్యపేట పంచాయతీకి ట్రాక్టర్ మంజూరైనట్లు సర్పంచ్ పిక్కి అప్పలనర్స, కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ట్రాక్టర్‌ను ప్రారంభించారు. గ్రామంలో చెత్తను తరలించేందుకు ట్రాక్టర్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆనందం వ్యక్తం చేసారు. ఇప్పటి వరకు చెత్తను బయట వేసేందుకు చాలా ఇబ్బందులు పడవలసి వచ్చిందని, ట్రాక్టర్ మంజూరుతో ఇక ఆ ఇబ్బందులు ఉండవన్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, ఎంపీటీసీ సభ్యులు పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు,వైస్ ప్రెసిడెంట్ పిక్కి కొండలరావు, నాయకులు పిక్కి కోదండరావు, వార్డ్ మెంబర్లు మైలపల్లి మహేష్ బాబు, మైలపల్లి శ్రీను, దేముడు, తాతీలు, మైలపల్లి వీర్రాజు, ప్రసాదు, పిక్కి లక్ష్మణ్ పాల్గొన్నారు.

మరమ్మతు చేపడుతున్న సిబ్బంది

తీరిన తాగునీటి సమస్య

ప్రజాశక్తి-కోటవురట్ల:మండలంలోని నీలిగుంట గ్రామంలో గడిచిన కొంతకాలంగా తాగునీటి బోరు పని చేయక పోవడంతో శనివారం స్థానిక సర్పంచ్ వరహాలబాబు పంచాయతీ నిధులతో బోరును ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బందితో మరమ్మతు చేయించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీరడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

ర్యాలీ చేపడుతున్న వైద్యులు, సిబ్బంది

మలేరియాపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి -కొత్తకోట:ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు దరి చేరవని కొత్తకోట పిహెచ్‌సి వైద్యాధికారులు రజని, మోహిని, సురేఖ సూచించారు. మలేరియా మాసోత్సవాలలో భాగంగా శనివారం కొత్తకోట పిహెచ్‌సి పరిధి కొత్తకోట గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, ఇంటి పరిసరాల ముందు నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా స్థానిక పిహెచ్‌సిలో రక్త పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. దోమ తెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ రామారావు పాల్గొన్నారు.

చాపరాయిని సందర్శించిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-డుంబ్రిగుడ:పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతంలో పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి శనివారం సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి సరదాగా గడిపారు. చాపరాయి అందాలతోపాటు చుట్టు పచ్చని అందాలు, జలవిహారిలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. గిరిజన మహిళలు ప్రదర్శించిన థింసా నృత్యాన్ని తిలకించిన ఆమె అభినందించారు.

పిచ్చి తుప్పల మధ్య.. ప్రభుత్వ కార్యాలయాలు

ప్రభుత్వ కార్యాలయాల మధ్య పెరిగిన పిచ్చి తుప్పలు

ప్రజాశక్తి-గొలుగొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయం మధ్య పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయి. మండల రెవెన్యూ కార్యాలయం, కోపరేటివ్ సొసైటీ భవనం మధ్య ప్రాంతంలోనూ, వెనుక భాగంలోనూ మొక్కలు ఏపుగా పెరిగి విష పురుగులకు నిలయంగా మారాయి. గృహ నిర్మాణ శాఖ కార్యాలయంకు ఆనుకొని ఉన్న స్థలమంతా మొక్కలతో ఉండటంతో అటుగా వెళ్లేందుకు భయానకంగా మారింది. ఇటీవల కోఆపరేటివ్ సొసైటీ భవనంలోనికి రెండు పాములు కూడా చేరినట్లు సిబ్బంది తెలిపారు. మూడు కార్యాలయాల మధ్యలో ఈ తుప్పలు ఏపుగా పెరగడంతో చూడడానికి తుప్పల మధ్యలో భవనాలు నిర్వహిస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఇవి మూడు కార్యాలయాలకు సంబంధించినవి కావడంతో ఎవరు కూడా బాధ్యత తీసుకోలేదు. పారిశు ధ్యాన్ని పాటించాల్సిన మండల పరిషత్ అధికారులు సైతం పట్టించుకోలేదు. సంబంధిత అధికారులు బాధ్యత తీసుకొని ఈ తుప్పలను తొలగించాలని కార్యాలయాల సిబ్బంది, తదితరులు కోరుతున్నారు.

రెవెన్యూ, కో-ఆపరేటివ్ సొసైటీల మధ్య ఉన్న పిచ్చి తుప్పలు

కృష్ణమోహన్‌కు అభినందనలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:రాష్ట్ర బార్ అసోసియేషన్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన కృష్ణమూర్తిని నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు శనివారం మర్యాద పూర్వకంగా విశాఖపట్నంలో కలిశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం కోర్టు సముదాయంలో ఉన్న పలు సమస్యలను బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావాడ సత్యనారాయణ ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీర్ఘకాలంగా ఉన్న అదనపు జిల్లా న్యాయస్థానం ఏర్పాటు, కోర్టు సముదాయంలో మొదటి, రెండవ అంతస్తుల నిర్మాణంపై వివరించారు ఈ మేరకు స్పందించిన ఆయన త్వరలో నర్సీపట్నం కోర్టును ఉన్నత అధికారులతో సంప్రదించి ఈ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ లోవరాజు, చింతల ప్రకాష్, నాయుడు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛాన్ని ఇస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు రాజీనామా

ప్రజాశక్తి-గొలుగొండ : నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి చిటికెల భాస్కర్ నాయుడు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని నర్సీపట్నం మార్కెట్ యార్డు కార్యాలయంలో సంబంధిత అధికారులకు అందజేసినట్లు భాస్కర్ నాయుడు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో కేడీపేటలో మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ఎన్నికలలో వైసిపి ఓటమి నేపథ్యంలో నైతిక బాధ్యత గా చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

తిరుపతిరావుకు గోవా ఐకాన్ అవార్డు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గోవా ఐకాన్ ఇంటర్నేషనల్ అవార్డుకు ఇంటర్నేషనల్ కలాం ఫౌండేషన్ ఎపి అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు ఎంపికైనట్లు కన్నతల్లి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజన్ తెలిపారు. ఈ మేరకు ఈ నెల 9న గోవాలో వరంగల్‌కు చెందిన ప్రముఖ ఇంటర్నేషనల్ సంస్థ కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోవా గవర్నర్, ఇతర దేశాల ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో అవార్డు అందజేస్తారన్నారు. అనేక సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తూ తిరుపతిరావు కార్యక్రమాలు చేస్తున్నారని, బాలల హక్కుల పరిరక్షణకు, సమాచార హక్కు చట్టం సామాన్యుల చెంతకు చేర్చడంలో కృషి చేస్తున్నారని తెలిపారు. కేన్సర్ నివారణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, రక్తదానం, అవయవ దానంపై అవగాహన కల్పిస్తూ శిబిరాలు నిర్వహించడం చేస్తున్నారన్నారు. కరోనా సమయంలో జిల్లా స్థాయిలో స్వచ్ఛంద సంస్థలన్నింటిని ఒకే గూటికి తెచ్చి అనేక కార్యక్రమాలు చేశారన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ సహకారంతో కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓటర్ల చేర్పుపైన, ఓటు హక్కు వినియోగంపైన అనేక కార్యక్రమాలు చేసినందున ఈ అవార్డుకు ఆయన ఎంపికయ్యారన్నారు. నృత్య విభాగంలో మద్దిల సాయి సుప్రియకు అవార్డు, విశాఖపట్నంకు చెందిన న్యూలైఫ్ ఛారిటీ సొసైటీ అధ్యక్షురాలు కాకి అరుణకు ఉత్తమ సామాజిక సేవా కార్యకర్త అవార్డు, పూడి శ్రీనివాసరావుకు ఉత్తమ జర్నలిస్టు అవార్డ్ ఇవ్వనున్నట్టు తెలిపారు.

నేటి నుంచి పాడేరులో.. మోదకొండమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి-పాడేరు: కేంద్రం పాడేరులో ఈనెల 9న ఆదివారం నుంచి మోదకొండమ్మ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ వార్షిక జాతర మహోత్సవాలను మూడు రోజులపాటు నిర్వహిస్తారు. పాడేరులో జరిగే ఈ జాతరకు ఏజెన్సీ నలుమూలల నుంచి వేలాది గా గిరిజనులు తరలివస్తారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి లక్షలాదిగా తరలివస్తున్న జన జాతరగా మోద కొండమ్మ ఉత్సవం ప్రసిద్ధి కెక్కడంతో 2016 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గిరిజన ఉత్సవంగా గుర్తించింది. సుమారు కోటి రూపాయలు వరకు నిధులు కేటాయిస్తుండటంతో అమ్మవారి ఉత్సవం భారీ ఏర్పాట్లతో సాగుతోంది. ఈ జాతరలో భాగంగా తొలిరోజు ఆదివారం వేకువ జామున అమ్మవారి ఉత్సవ మూర్తిని, పాదాలను ఆలయం నుంచి భక్తులు అధికారులు, ప్రజాప్రతినిధులు ఊరేగించి గ్రామంలో ప్రత్యేకంగా రూపొందించే శతకంపట్టులో ప్రతిష్టించి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ కొలువు ఉత్సవానికి వేలాదిగా భక్తులు తరలి వస్తారు. శతకం పట్టు వద్ద అమ్మవారిని కొలువు తీర్చిన తర్వాత గ్రామంలో ప్రతి ఇంటా భక్తులు అమ్మవారి ఘటాలను ప్రతిష్టించుకుని పూజలు చేస్తారు. ఆది, సోమ రెండు రోజులపాటు అన్ని ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారి జాతరకు తరలివచ్చి ఆలయంలోనూ, సతకం పట్టు వద్ద మోదకొండమ్మను దర్శించుకుంటారు,..

శతకం పట్టులో కొలువు తీరే అమ్మవారి ఉత్సవ మూర్తిని, పాదాలను, అమ్మవారి ఘటాలను ప్రత్యేక రీతిలో పెద్ద ఎత్తున నేల వేషాలు సాంస్కృతిక ప్రదర్శనలతో భారీ ఊరేగింపుగా అమ్మవారి అనుపోత్సవాన్ని ఈ నెల 11న మంగళవారం నిర్వహిస్తారు. దీంతో ఉత్సవాలు ముగుస్తాయి,సుమారు ఐదారు గంటలసేపు ఈ ఊరేగింపు పురవీధుల్లో సాగుతుంది. పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

వెంకన్న చిత్రపటం అందజేస్తున్న ఆచార్యులు

వెంకన్న సన్నిధిలో డిఎం అండ్ హెచ్ఓ

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్నను శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలాజీ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు .ఆలయ చరిత్రను ఆయనకు వివరించి, వెంకన్న చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది యువిఎస్ రావు, పి.రాముడు పాల్గొన్నారు.